వరి పంటకు రసాయనక ఎరువులు వాడకం తగ్గించాలి

విశాలాంధ్ర - లక్కవరపుకోట : రైతులు వరి పంటకు రసాయనక ఎరువులు వాడకం తగ్గించాలని మండల వ్యవసాయ అధికారి ఎం స్వాతి కుమారి తెలిపారు. మంగళవారం మండలంలోని కొట్యాడ, వీరభద్ర పేట గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా రైతులకు జరిపిన గ్రామసభలో ఆమె మాట్లాడుతూ వరి పైరులు పొటాష్ లోపం గమని స్తున్నందున ఎరువు 15-20 కేజీ ఎకరాకు వేసుకోవచ్చు అని తెలియజేయడం జరిగిందని అన్నారు. యూరియా వాడకం తగ్గించుకోక పోతే వరి పైరులో సుడి దోమ, ఆకుముడత, పొద తెగులు ఎక్కువ వ్యాపించే అవకాశం ఉందని తెలియ జేయడం జరిగిందన్నారు. ప్రస్తుత పరిస్థితులకి అనుగుణంగా వ్యవసాయంలో డ్రోన్స్ వినియోగం గురించి, వరిలో చేయడం పేడలు వాటి యాజ మాన్య పద్ధతుల గురించి రైతులకు తెలియజేశా మన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

సీబీఎం స్కూల్ స్థలం అమ్మకానికి మూల సూత్రధారులను తక్షణమే అరెస్ట్ చేయాలి

విశాలాంధ్ర - బొబ్బిలి : సిబిఎం స్కూల్ ను అన్యాక్రాంతం చేసి, అక్రమ మార్గంలో అమ్మకాలు చేసిన సిబిఎం స్కూల్ కరస్పాండెంట్ రత్నకుమార్‌ను, నిబంధనలకు విరుద్ధంగా హైకోర్టులో పిటిషన్ ఉండగా భూమిని అక్రమార్గంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నేత తూముల భాస్కరరావులపై సమగ్ర దర్యాప్తు చేసి తక్షణమే అరెస్ట్ చేసి జైల్లో పెట్టాలని డిమాండ్ చేస్తూ సిబిఎం స్కూల్ ముందు వామపక్షాలు మరియు ప్రజా సంఘాలు ఎమ్మార్పీఎస్. ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్ట్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న, రైతు సంక్షేమ సంఘం అధ్యక్షుడు వేమిరెడ్డి లక్ష్మి నాయుడు, మరియు ప్రజా సంఘాల నేతలు మాట్లాడుతూ. సిబిఎం స్కూల్కు ఎంతో చారిత్రకమైన పేరుందని. అలాంటి స్కూలును కాపాడవలసినటువంటి కరస్పాండెంట్ ఒక బ్రోకర్‌గా వ్యవహరించి అమ్మకాలు చేపట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. సిబిఎం స్కూల్ భూ బదలాయింపు, కొనుగోలు చేయటానికి అమ్మకాలు చేయడానికి ఈ రత్న కుమార్‌కు ఏవిధంగా హక్కు ఉందని ప్రశ్నించారు. దాతలు పేద, దళిత మధ్య తరగతి బాలికలకు ఉచిత విద్య అందించేందుకు ట్రస్టులు పేరిట ఇచ్చిన భూములు పేదలకు పేద విద్యార్థులకు న్యాయం చేయడానికి తప్ప కోట్లాది రూపాయలకు అమ్ము కోవడానికి కాదని. 100 కోట్ల విలువ చేసిన ఈ స్కూలు స్థలాన్ని గుప్పు చప్పుడు కాకుండా రత్న కుమార్ అమ్మకానికి పెట్టినంత మాత్రాన.అది చెల్లుబాటు కాదని అన్నారు. ఇప్పటికైనా స్కూల్ కరస్పాండెంట్ తన నక్క వేషాలు మానకపోతే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని అన్నారు. ఒకపక్క విద్యార్థుల యొక్క టీసీలు ఇవ్వమని తప్పుడు విధానంలో తల్లిదండ్రులను రెచ్చగొట్టి ఆ స్కూల్ హెచ్ఎం ను బెదిరిస్తూనే. సిబిఎం స్కూల్లో ఎవరికీ తెలియకుండా రిక్రూమెంట్ చేయడం వెనుక ఆంతర్యం ఏమిటని...? ఈ సందర్భంగా ప్రశ్నించారు. ఇప్పటికైనా ఈ విష యంలో రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఈ తప్పుడు రిజిస్ట్రేషన్ తక్షణమే రద్దు చేయాలని. సిబిఎం స్కూలు యధా విధంగా కొనసాగించాలని ఈ సంద ర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్.గోపాలం. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా వర్కింగ్ ప్రెసి డెంట్ కాగాన సునీల్ కుమార్. అఖిల భారత విద్యార్థి సమైక్య బొబ్బిలి డివిజన్ కార్యదర్శి వి.శ్రావణ్ కుమార్ పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

ఒక్క రోజులో అందరికీ ఎన్టీఆర్ భరోసా ఫించన్ మొత్తాల పంపిణీ

విశాలాంధ్ర - విజయనగరం : జిల్లావ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ మొత్తాల పంపిణీ కార్యక్రమం మంగళవారం తెల్లవారుజాము నుండి మధ్యాహ్నం వరకు అన్ని వార్డులు గ్రామాల్లో ముమ్మరంగా కొనసాగింది. రాష్ట్ర మంత్రి గుమ్మడి సంధ్యారాణి జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ శాసనసభ్యులు జిల్లా అధికారులు ఆయా మండలాల్లో పింఛన్ పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మెంటాడ మండలం ఆంద్ర, లోతుగడ్డ గ్రామాల్లో పింఛన్ మొత్తాలు పంపిణీ కార్యక్రమంలో మంత్రి సంధ్యారాణి పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో మంత్రి ఇంటింటికి వెళ్లి పెన్షన్ దారులకు పింఛను మొత్తాలను అందజేశారు. గణపతి నగరం మండలం పురిటిపెంట, బొండపల్లి మండలం అంబటి వలస గ్రామాల్లో పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పర్యవేక్షించారు ఈ సందర్భంగా పలువురు పించనుదారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడి వారికి ఎంత మొత్తం పింఛన్ గా వారికి అందుతుంది అనే వివరాలను తెలుసుకున్నారు పింఛన్ మొత్తం పంపిణీ చేసిన తర్వాత వారి నుంచి తగిన విధంగా ఎకనాలేడ్జ్ మెంట్ సిబ్బంది తీసుకుంటున్నది లేనిది పరిశీలించారు. 4000 పింఛను మొత్తం ఎన్ని నెలలుగా అందుతుందని పింఛను దారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిఆర్డిఏ కార్యాలయంలో జిల్లాలో పింఛన్ పంపిణీ జరుగుతున్న తీరును కలెక్టర్ సమీక్షించారు. గజపతినగరంలో పోలంకి కృష్ణకుమారి అనే దివ్యంగురాలికి, కాసర రాధ అనే వృద్ధురాలికి పింఛన్ మొత్తాల పంపిణీ కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా పరిషత్ సీఈవో సత్యనారాయణ, గజపతినగరం ఎంపీడీవో కిషోర్ కుమార్ తహసిల్దార్ రత్నకుమార్ తదితరులు ఉన్నారు. జిల్లాలోని వివిధ మండలాలు మున్సిపాలిటీల్లో జిల్లా స్థాయి అధికారులు పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. జిల్లాలో అక్టోబర్ నెలలో మొత్తం 2,78,240 మందికి పింఛన్ మొత్తాలు పంపిణీ చేయాల్సి ఉండగా మధ్యాహ్నం రెండు గంటల సమయానికి రెండు లక్షల 70 వేల 130 మందికి పింఛన్ మొత్తాలు అందజేసినట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి తెలిపారు. 97.09 శాతం మందికి ఫించన్ మొత్తాల పంపిణీ పూర్తి అయ్యిందన్నారు.

తెర్లాం : మంగళవారం ఎండిఓ ఎస్ రామకృష్ణ ఎప్పటి లాగే గౌరవ జిల్లా కలెక్టర్ గారి యొక్క ఆదేశాలు నిర్వహించి ఉదయం 10:30కే దాదాపుగా 93% పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది అలాగే ఈరోజు సాయంత్రానికి 98% పెన్షన్ పంపిణీ జరుగుతుంది అనే ఆశాభావంతో ఉన్న ఇందులో ప్రతి గ్రామపంచాయతీలో పెన్షన్ డిస్బర్స్మెంట్ ఆఫీసర్స్ అందరు కూడా ఆన్ టైం లో లాగిన్ అయ్యి ఎక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా సజావుగా పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. అలాగే ఈ పెన్షన్ పంపిణీని నందబలగా నందిగా గంగన్నపాడు మరియు తెర్లాం గ్రామ పంచాయతీలో పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎస్.రంగరాజు

విశాలాంధ్ర - విజయనగరం అర్బన్ : విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ లో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, పర్మినెంట్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయం వద్ద ఏపీ మున్సిపల్ కార్మికుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జలగడుగుల కామేష్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎస్.రంగరాజు మీడియాతో మాట్లాడుతూ పర్మినెంట్ కార్మికులకు మూడు సంవత్సరాల సరెండర్ లీవ్ సొమ్మును తక్షణమే విడుదల చేయాలని, అవుట్సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్‌లో ఉన్న 2 హెల్త్ అలవెన్స్ లను తక్షణమే విడుదల చేయాలని కోరారు. అలాగే చనిపోయిన కాంట్రాక్ట్ పారిశుద్ధ్య కార్మికుల స్థానంలో వారి పిల్లలకు ఉద్యోగ భద్రత కల్పించి వారిని ఆదుకోవాలన్నారు, పారిశుద్ధ్య కార్మికులు పదవీ విరమణ పొందితే రూ.75 వేలు, చనిపోయిన వారికి రూ.2 లక్షలు ఎక్స్ గ్రేషియాను ప్రభుత్వం ప్రకటించినందున ఆయా కార్మికులకు వెంటనే అందే విధంగా చూడాలన్నారు. విజయనగరం నగరపాలక సంస్థలో పనిచేస్తున్న 11 మంది సూపర్వైజర్లకు జీవో అమలు చేసినప్పటి నుండి వారికి రూ.18,500 జీతాన్ని మంజూరు చేస్తూ ఏరియర్ కూడా ఇవ్వాలన్నారు. ప్రతి సచివాలయంలో 15 మంది కార్మికులు పనిచేసే విధంగా ఉండాలని, అయితే నాలుగు నుండి ఆరుగురు కార్మికుల వరకే ఉన్నారని, కార్మికులపై చాలా పని భారం పెరుగుతున్నందున కార్మికుల సంఖ్యను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తాము ఈ డిమాండ్లతో కూడిన సమ్మె నోటీసును సోమవారం ఎంహెచ్ఓకు అందజేశామన్నారు. ఈనెల 10 తేదీలోగా ఈ డిమాండ్లన్నింటిని పరిష్కరించాలని, లేని ఎడల సమ్మెలోకి వెళ్తామని, తరువాత జరిగే పరిణామాలకు అధికారులే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆఫీస్ బేరర్ పొడుగు రామకృష్ణ శ్రీనివాసరావు జిల్లా కార్యదర్శి . శ్రీనివాసరావు ఉపాధ్యక్షులు శ్రీను , కార్మికులు బి శంకర్, బి రాము, డి మజ్జిరాజు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నియంత్రణపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి

చీపురుపల్లి డి.ఎస్.పి ఎస్.రాఘవులు

విశాలాంధ్ర - గరివిడి : స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కాలేజీలో మంగళవారం ఉదయం కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయప్రసాద్ అధ్యక్షతన మాదకద్రవ్యాల నియంత్రణలో భాగంగా 'సంకల్పం' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చీపురుపల్లి డి.ఎస్.పి ఎస్.రాఘవులు విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్‌తో యువత, విద్యార్థుల జీవితాలు నాశనం అవుతున్నాయని, డ్రగ్స్ కు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాల వేటలో పడి అసాంఘిక కార్యక్రమాలకు లోనై జైలు జీవితానికి గురి కావద్దని కోరారు. ఒక విద్యార్థి డ్రగ్స్ కు అలవాటు పడితే ఆ విద్యార్థితో పాటు వారి ఫ్యామిలీని కూడా సమాజం నుండి వెలివేస్తారని తెలియజేశారు.అలాగే ఎన్ డి పి యస్ చట్టం ప్రకారం కఠినమైన శిక్షలు వేస్తారని తెలిపారు.విద్యార్థులు మత్తు పదార్థాల వేటలో పడి అసాంఘిక కార్యక్రమాలకు లోనై జైలు జీవితానికి గురి కావద్దని కోరారు.ఈ విధంగా డ్రగ్స్ వలన కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరిస్తూ డ్రగ్స్ రహిత సమాజం కోసం అందరూ సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా చీపురుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శంకర రావు మాట్లాడుతూ నేటి యువత దేశానికి శక్తి అటువంటి యువత గంజాయి,కొకైన్,హఫీష్,హెరాయిన్ వంటి మాదకద్రవ్యాలకు అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని తెలిపారు. అలాగే ఈ మాదకద్రవ్యాలు యువశక్తిని నిర్వీర్యం చేస్తూ కోట్లాది జీవితాల్ని క్రూరంగా బలిగొంటున్నదని తెలిపారు. స్థానిక ఎస్సై బి.లోకేశ్వర రావు మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడితే తమ బంగారు భవిష్యత్ శూన్యం అవుతుందని సూచించారు. మాదకద్రవ్యాలు వాడకం వలన భవిష్యత్తులో జరుగు అనర్థాలను, ఎదుర్కొనే సమస్యలను లఘు చిత్రాలు, వీడియోస్ ద్వారా విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు. చివరగా విద్యార్థులతో డ్రగ్స్ జోలికి పోఛోమని ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా కాలేజీలో సంకల్పం ఫిర్యాదులు పెట్టే అమర్చారు. విద్యార్థులకు డ్రగ్స్ వలన వచ్చే అనర్థాలపై అవగాహన కోసం కరపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో వైస్. ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ, ఏ.ఓ జి.అనిల్ కుమార్, వివిధ విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర మంత్రులను కలసిన కర్రోతు బంగార్రాజు

విశాలాంధ్ర - భోగాపురం : కేంద్ర పౌర విమానయశాఖ మంత్రివర్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రివర్యులు కింజరాపు అచ్చెన్నాయుడులను ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు మర్యాద పూర్వకంగా మంగళవారం కలిసారు. ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్ పదవి బంగార్రాజు చేపట్టిన సందర్భంగా వారికీ కృతజ్ఞతలు తెలియాజేశారు.

గృహ నిర్మాణ కార్మిక కార్డులపై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఎస్.కోట గ్రామపంచాయతీలో ఉన్న గృహ నిర్మాణ కార్మికుల సంఘాలు సీతంపేట గ్రామంలో ఉన్న బాల బంగారమ్మ తాపీ మేస్త్రి సంఘం సభ్యులను ఎస్.కోట పట్టణంలో ఉన్న బాపూజీ భవన నిర్మాణ కార్మికుల సంఘం మరియు పెయింటర్ల సంఘం ప్రతినిధులను ఎస్ కోట లేబర్ ఆఫీసర్ కే కిరణ్ చంద్ర తో కలిసి ఓటరు అక్షరాస్యత వేదిక వ్యవస్థాపకులు డి.సూర్యారావు ఈ శ్రమ్ మరియు గృహ నిర్మాణ కార్మికుల కార్డుల వలనవారికి కలిగే లాభాల గురించి అవగాహన కల్పించడం జరిగింది ఇస్రాం కార్డుకి 16 నుంచి 59 సంవత్సరముల కార్మికులకు ఉచితంగా ప్రభుత్వం అందిస్తున్నదని గృహ నిర్మాణ కార్మికుల కార్డులకు 18 నుంచి 60 సంవత్సరం వారికి ఐదు సంవత్సరములకు 110 రూపాయలు కడితే చాలని రెన్యువల్ కి 60 రూపాయలు కడితే చాలని వారికి తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమానికి పెయింటర్ల సంఘం అధ్యక్షులు స్వామి మేస్త్రుల సంఘం అధ్యక్షులు చింతాడ దేవుడు ఎం ఆదిబాబు మరియు పెద్ద ఎత్తున గృహ నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు అని మీడియా ప్రతినిధులకు డి.సూర్యారావు తెలియజేయుచున్నారు

యువతకు వాలీబాల్ కిట్టు పంపిణీ చేసిన సిఐ జి.ఏ.వి రమణ

విశాలాంధ్ర - మెంటాడ : మండలం లోతుగెడ్డ పంచాయితీ ఎస్సీ కాలనీ చెందిన యువతకు గజపతినగరం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి ఏ వి రమణ ఆంద్ర ఎస్సై సీతారాం చేతుల మీదగా వాలీబాల్ కిట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గజపతినగరం సర్కిల్ ఇన్స్పెక్టర్ రమణ మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించి ప్రతిభ కనబరచాలని అన్నారు. గ్రామాల్లో ఉండే యువకులులోఉండే క్రీడ నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఎంతగానో దోహదం చేస్తాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మెంటాడ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చలుమూరి వెంకటరావు గద్ద అన్నవరంలో లోతుగెడ్డ సర్పంచ్ సారా భీమారావు టీడీపీ పార్టీ నాయకులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

భవాని భక్తులకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన విజయవాడ విజయదశమి సందర్భముగా భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ శ్రీనివాస రావు తెలిపారు. విజయనగరం జిల్లా పరిసర ప్రాంత భక్తులకు విజయదశమి భవాని భక్తు లకు వారు కోరుకొన్న ప్రదేశము నుండి వారు కోరిన యాత్రా ప్రదేశాలకు బస్సులు ఇవ్వ బడునని తెలియజేశారు. మరిన్ని వివరములకు 9959225620, 9494331213 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ వృద్ధుల దినోత్సవం

విశాలాంధ్ర - విజయనగరం ఫోర్ట్ : శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ అధ్యక్షులు తాడ్డి ఆదినారాయణ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా ఫైర్ ఆఫీస్ ఎదు రుగా ఉన్న ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పట్టణ నిరాశ్రయుల భవనంలో వృద్ధులకు పండ్లు బిస్కట్ పేకట్లను ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటీ చైర్మన్ కె. ఆర్.డి. ప్రసాదరావు చేతులమీదుగా వంచిపెట్టారు.ఈ సందర్భంగా కె.ఆర్.డి. ప్రసాదరావు మాట్లాడుతూ వృద్ధులు కుటుంబంతో పాటు సమాజానికి పెద్దదిక్కు అని, ఎంతో అనుభవం కలవారని, వారిని చూసి యువతరమంతా ఎంతో మంచిని గ్రహించాలని, ప్రభుత్వాలు కూడా వృద్ధుల శ్రేయస్సు కోసం,హక్కుల కోసం అనేకమైన చట్టాలను రూపొం దించిందని, వృద్ధులకు సేవ చేయడం దైవ సేవగా భావించాలని అన్నారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ఐ.వి.ప్రసాదరావు, కోశాధికారి ఆర్. సి. హెచ్. అప్పలనాయుడు, క్లబ్ పెద్దలు త్యాడ ప్రసాద్ పట్నాయక్, ఎం. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పెట్టుబడి వ్యయాన్ని తగ్గించుకుని అధిక దిగుబడులు సాధించాలి

విశాలాంధ్ర - దెంకాడ : వ్యవసాయ సాగులో మెలకువలను పాటించడం ద్వారా అధిక దిగుబడులను సాధించవచ్చునని మండల వ్యవసాయ అధికారి పి.నిర్మల అన్నారు సింగవరం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పంటల సాగులో రైతు మెలకువలను పాటిస్తే అధిక దిగుబడును సాధించవచ్చు అన్నారు వరి సాగు విషయం రైతులు పాటించవలసిన పద్ధతులను వివరించారు. వరి పంట చిరు పొట్ట నుండి పాలు పోసుకునే దశలో ఉంది కావున ఎకరాకు 20 యూరియాం 25 పొటాష్ ఎరువును పై పాటుగా వేసుకోవలసిందిగా తెలియ జేయడం జరిగింది. పురుగులు తెగులు యాజమాన్యంకి ముందస్తు చర్యల్లో భాగంగా కార్ట్ ఫ్ఆఫ్ హైడ్రోక్లోరైడ్ 50 - 500 లేదా 500 మందును 500 500 తో పాటు కలిపి 200 మందు ద్రావణాన్ని పిచికారి చేయవలసిందిగా తెలియజేయడం జరిగింది. ఈ కార్య క్రమానికి గ్రామ సర్పంచ్ పతివాడ గౌరీ, ఎంపీటీసీ కోరాడ కుమారి మండల అభ్యుదయ రైతు తెలుగుదేశం పార్టీ నాయకులు కే వి ఎస్ రాజు(పాణి రాజు) కె. సంతోష్ కుమార్, ఏఈ ఓ రామకోటి అపర్ణ గ్రామ వ్యవసాయ సహాయకులు, రెండు గ్రామాల గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీ పరీక్షలు

విశాలాంధ్ర - జామి : విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన పెంచేందుకు, శాస్త్రీయ వైఖరి పిల్లలలో కలిగించేందుకు పాఠశాల స్థాయి విద్యార్థులకు మంగళవారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి పోటీ పరీక్షలను మంగళవారం నిర్వహించారు. మండల కేంద్రమైన జామి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈపోటీ పరీక్షల ప్రశ్నా పత్రాన్ని స్థానిక హెచ్ఎం అబ్దుల్ రహమాన్ ఆవిష్కరించారు. అనంతరం పరీక్షలు నిర్వహించగా కుమరాం జిల్లా పరిషత్ హైస్కూల్ టీం ప్రథమ స్థానంలోనూ, కుమరాం కస్తూరిభా గాంధీ పాఠశాల ద్వితీయ స్థానంలోనూ నిలిచాయి. ప్రథమ స్థానం సాదించిన విద్యార్థులు ఈనెల 27న విజయనగంలో నిర్వహించే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెఎవిఆర్‌కె ఈశ్వరరావు తెలిపారు. ఈపోటీ పరీక్షలను పలువురు ఉపాధ్యాయులు పర్యవేక్షించారు.

అక్రమంగా తరలిస్తున్న 18 మద్యం సీసాలు పట్టివేత

విశాలాంధ్ర - మెంటాడ : మండలంలో మంగళవారం సాయంత్రం అక్రమంగా తరలిస్తున్న 18 మద్యం సీసాలు ఆంద్ర ఎస్ఐ సీతారాం పట్టుకున్నారు మెంటాడ సంత తోట వైన్ షాప్ నుంచి కొండపర్తి గ్రామానికి తరలిస్తున్న వ్యక్తిని సంత తోట వద్ద అదుపులో తీసుకొని విచారించగా అతని వద్దనుండి అక్రమంగా మద్యం సీసాలు తీసుకొని వెళ్తున్న సమయంలో ఆంద్ర పోలీసులు మాటువేసి పట్టుకున్నారు.ఈఘటనపై కేసు నమోదు చేసి రిమాండ్ పంపించినట్లు ఎస్ఐ సీతారాం తెలిపారు.

సిమ్మింగ్ క్రీడాకారుల ఎంపిక

విశాలాంధ్ర - విజయనగరం ఫోర్ట్ : అండర్ 14 అండర్ 17 పురుష మరియు స్త్రీలు జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ మంగళవారం ఆక్వా స్పోర్ట్స్ స్టేడియంలో జరిగాయి. జిల్లాలో 150 మంది విద్యార్థులు ఈ క్రీడలో పాల్గొన్నారు. ఇందులో ఎంపికైన వారు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కృష్ణంరాజు, పిడి చిన్నారి, ఆనంద్ ,ధర్మారావు, ఎన్. సూర్యనారాయణ, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ముగ్గురు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర - భోగాపురం : మండలంలోని తూడెం ఉన్నత పాఠశాల చెందిన ముగ్గురు విద్యార్థులు సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.అప్పన్న తెలిపారు. ఇటీవల అనంతపురం జిల్లాలోని శ్రీకృష్ణదేవ రాయ యూనివర్సిటీలో గత నెల 23వ తేదీన జగిరిన ఎంపికల్లో ఆర్ సాత్విక్, డి.దుర్గాదేవి, యు లోకేశ్వరి ఎంపికయ్యారని అన్నారు. ఈ నెల 8వ తేదీ నుండి 12వ తేదీ వరకు శ్రీనగర్ లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఎంపికైన విద్యార్థులను దివిస్ యాజమాన్యంతో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు సిహెచ్ సత్యనారాయణ తదితరులు అభినందించారు.

సీతం ఇంజనీరింగ్ కళాశాలలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : సితం ఇంజనీరింగ్ కళాశాలలో మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించ బడ్డాయి. ఈ కార్యక్రమాన్ని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించగా, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు, మరియు ఎన్‌సిసి క్యాడెట్లు హాజరయ్యారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మహాత్మా గాంధీ మహానుభావుని గొప్పతనాన్ని గుర్తు చేస్తూ, ఆయన అహింసా సిద్ధాంతం మరియు ఆలోచనలు ప్రపంచానికి, ముఖ్యంగా ఆఫ్రికా ప్రజలకు ఎలా స్ఫూర్తినిచ్చాయో వివరించారు. గాంధీ సిద్ధాంతాలు నేటి సమాజంలో ఎంత అవసరమో కూడా ఆయన మాట్లాడారు.కొంతమంది విద్యా ర్థులు కూడా మహాత్మా గాంధీ జీవితంలో ఆయన చేసిన సేవలు, యువతకు ఆయన అందించిన స్ఫూర్తి, మన సమాజంపై ఆయన చూపిన ప్రభావం గురించి ప్రసంగించారు.ఈ వేడుకల్లో భాగంగా క్విజ్ మరియు వ్యాస రచనా పోటీల్లో విజేతలకు బహుమతులు పంపిణీ చేయబడినాయి. ఈ పోటీలు మహాత్మా గాంధీ సిద్ధాంతాలు మరియు ఆధునిక ప్రపంచంలో వాటి ప్రాముఖ్యత గురించి నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమం విద్యార్థులు మరియు సిబ్బందిలో గాంధీ భావాల పట్ల మరింత అవగాహన కలిగించడంతో పాటు, వారికి గాంధీజీ ఆచరణీయ సిద్ధాంతాలను పాటించే స్ఫూర్తినిచ్చింది.

సనాతన ధర్మ పరిరక్షణకు ఐక్యంగా కదులుదాం

విశాలాంధ్ర - విజయనగరం : సనాతన ధర్మ పరిరక్షణకు ఐక్యంగా కదులుదామని జనసేన నాయకులు గురాన అయ్యలు, అవనాపు విక్రమ్, మాజీ అర్బన్ బ్యాంక్ చైర్మన్ కాళ్ళ గౌరీశంకర్ పిలుపు నిచ్చారు. పవన్ ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా మంగళవారం మన్నార్ శ్రీ రాజగోపాలస్వామి ఆలయంలో'ఓం నమో నారాయణాయ' మంత్ర పఠనం చేసి 108 కొబ్బరి కాయలు కొట్టారు. "ప్రజల కోసం పవనుడు" పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గురాన అయ్యలు, అవనాపు విక్రమ్, కాళ్ల గౌరీ శంకర్ లు మాట్లాడుతూ పరమ పవిత్రంగా భావించే తిరుమల లడ్డు ప్రసాదం గత పాలకుల వికృత పోకడల ఫలితంగా అపవిత్రమైందన్నారు. విశృంఖల మనస్కులే ఇటువంటి పాపానికి ఒడిగట్టగలరని దుయ్యబట్టారు. ఈ ఘోర అపచారానికి సనాతన ధర్మాన్న నమ్మే ప్రతి ఒక్కరూ ప్రాయశ్చిత్తం చేసుకోవలసిందేనని అన్నారు. దేవదేవుని పట్ల గత పాలకులు చేసిన పాపాలను ప్రక్షాళన చేసే శక్తిని ఇవ్వమని వేడుకుంటున్నట్లు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం అనే వ్యవస్థలో భాగమైన బోర్డు సభ్యులు, ఉద్యోగులు సైతం అక్కడి తప్పిదాలను కనిపెట్టలేక పోవడం, కనిపెట్టినా నోరు మెదపలేదంటే నాటి రాక్షస పాలకులకు భయపడి మౌనంగా ఉన్నా రని అనిపిస్తోందన్నారు.వైకుంఠ ధామంగా భావించే తిరుమల పవిత్రతకు, వేదాచారాలకు, ధార్మిక విధులకు కళంకం తెచ్చే విధంగా పెడపోకడలకు పాల్పడిన గత పాలకుల తీరు హిందూ ధర్మాన్ని పాటించే ప్రతి ఒక్కరినీ బాధించిందని తెలిపారు. ఇప్పుడు ధర్మాన్ని పునరుద్ధరించుకొనే దిశగా అడుగులు వేసే తరుణం ఆసన్నమైందని అన్నారు. పి.రవింద్ర, పిడుగు సతీష్, కాటం అశ్విని, దుప్పాడ జ్యోతి, పిడుగురాజ్యలక్ష్మీ, కవిత, చిట్టిరాజు, మోహన్‌రావు, తోటనాయుడు, దుప్పడ నరేష్, సాయికిరణ్, రమణ, బాబూరావు, చందు,ప్రసాద్, ఎమ్.పవన్ కుమార్, నాని, వెంకట రావు, గురజాపువెంకటేష్, అభి, ఖాదర్ షా, త్రినాథ్, మారిష్, సల్మాన్, పవన్, బాలకృష్ణ, బన్నీ, సురేష్, దిలీప్, వెంకీ, కంది సురేష్, రాంబాబు, అశోక్, స్వామి, అధిక సంఖ్యలో జనసైనికులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

విశాలాంధ్ర - నెల్లిమర్ల : నెల్లిమర్ల నగర పంచాయతీలో పనిచేస్తున్న పలువురు పారిశుద్ధ్య కార్మికులను చైర్ పర్సన్ బంగారు సరోజిని, కమిషనర్ కే అప్పలరాజు మంగళవారం ఘనంగా సన్మా నించారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల్లో భాగంగా ఉత్తమ సేవలందించిన కార్మికులకు దుశ్శాలువ కప్పి, పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో ఇంచార్జ్ మేనేజర్ రమణ, శానిటేషన్ ఇన్స్పెక్టర్ ఉమాభాస్కర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కాయగూరలు కొనలేం తినలేం..పండగలకు పస్తులేనా..!

పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : బిగ్ షాక్ తగిలింది. దసరా పండుగకు ముందు నిత్యావసరాల ధరలు ఒక్కసారిగా అమాంతంగా పెరిగి ఆకాశాన్నంటాయి. సామాన్యులు కొనలేక తినలేని పరిస్థితి తయారైంది. అంగట్లో అన్ని ఉన్నా అల్లుని నోట్లో శని అన్న చందంగా సామాన్యునికి అధిక ధరలు వెంటాడుతున్నాయి. ప్రస్తుత ప్రభుత్వం ధరల అదుపు చేయడంలో వైఫల్యం చెందిందని ప్రజలు వాపోతున్నారు. గత ఆరు మాసాలుగా కాయ గూరలు ధరల నుండి నూనె ధరల వరకు పెరుగుతూనే ఉన్నాయి తప్ప ఎక్కడ తగ్గే పరిస్థితి కనబడలేదు. అయితే ప్రస్తుతం దసరా, పైడితల్లి అమ్మవారి పండగల నేపథ్యంలో ధరలు విపరీతంగా పెరగడంతో పండగ పూట కుటుంబ సభ్యులతో పాటు పస్తు ఉండే పరిస్థితి ఏర్పడుతుందో ఏమోనని ప్రజలంతా భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇటీవల కాలంలో పెరిగిన ధరలను చూసుకుంటే నూనె ధరలు లీటర్పై రూ.20-45 వరకు, వెల్లుల్లి కిలో రూ.300 నుంచి రూ.360, అల్లం కిలో రూ.100 నుంచి రూ.150, ఎండుమిర్చి రూ.200 నుంచి రూ.240, పెసరపప్పు రూ.150. మినపప్పు రూ.135, కందిపప్పు రూ.150 నుంచి రూ.175 వరకు పెరిగాయి.ఉల్లి ధరలూ కేజీ 60కి తగ్గడం లేదు. ఇక కాయగూరల విషయానికి వస్తే బహిరంగ మార్కెట్లో బీరకాయలు 60 నుండి 80, బెండకాయలు 70 నుండి 80, చిక్కుడుకాయలు 60 నుండి 80, వంకాయలు 80 నుండి 100, క్యాబేజీ 70 నుండి 80 ములంకాడలు 15 రూపాయలకు ఒకటి ఇక టమాటా విషయానికి వస్తే సుమారుగా దాని ధర రెండు మూడు రోజుల్లో 100 రూపాయలకు వచ్చే పరిస్థితి ఏర్పడింది. నిత్యావసరాల ధరలు భారీగా పెరడంతో సామాన్యులు విలవిల్లా డుతున్నారు. రోజు కూలి రూ.250 నుండి రూ.300 వస్తే ఏమి తెచ్చుకొని తినాలని, సామాన్యులు తహతహ లాడుతున్నారు. పండుగల పూట పస్తులు ఉండాల్సి వస్తోందని ప్రజలు వాపోతున్నారు. ఎన్నికల ముందు అధిక ధరలను నియంత్రిస్తానని, హామీలిచ్చి, అధికారం చేపట్టిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి అమాంతంగా ధరలను పెంచేసి ప్రజలపై పెనుభారం మోపుతున్నారని, పేదల నోట్లో మట్టి కొట్టి, పస్తులు పెడుతున్నారని, ప్రజలు గుసగుసలాడుతున్నారు.

సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడులు

విశాలాంధ్ర - నెల్లిమర్ల : సేంద్రియ ఎరువుల వినియోగంతో పంటల్లో అధిక దిగుబడులు సాధించ వచ్చునని మండల వ్యవసాయాధికారిణి ఎం పూర్ణిమ అన్నారు. మండలంలోని గుషిణి, అలుగోలు గ్రామాల్లో మంగళ వారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వరి పొలాలను రైతులతో కలిసి ఆమె పరిశీలించారు. మెరుగైన దిగుబడి సాధించడానికి పాటించాల్సిన పద్ధతులను వివరించారు. ప్రభుత్వం అమలుచేస్తున్న వ్యవసాయ పథకాల గురించి తెలియజేశారు. పశువుల్లో వచ్చే వ్యాధుల గురించి పశువైద్యాధికారి డాక్టర్ నవీన్ వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు చనమల్లు స్వాతి, వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మన్ జమ్ము అప్పలనాయుడు, సచివాలయం కార్యదర్శులు ప్రవీణ్ కుమార్, లలిత పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : మంత్రి సంధ్యారాణి

విశాలాంధ్ర - మెంటాడ : సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తూ వస్తుందని రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. మండలంలోని లోతుగెడ్డ గ్రామంలో జరిగిన ఫించన్ కార్యక్రమం లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ గత ప్రభుత్వం వారి పార్టీ నాయకులు,అనచరులకే సంక్షేమ పథకాలు అందించిందని, అర్హులైన వారు ఉన్నప్పటికీ పథకాలు అందకుండా ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేదని అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించేందుకు తెలుగుదేశం ప్రభుత్వం ప్రణాళికలను తయారు చేయడమే కాక ప్రతి ఇంటికి వెళ్లి పథకాలు అందిన విషయం అడిగి తెలుసుకోవడం జరుగుతుంది. నిరుద్యోగులకు ఉపాధి కల్పన అందించేందుకు కృషి జరుగుతుందని 16500 ఉపాధ్యాయ పోస్టులను మెగా డీఎస్సీ ద్వారా భర్తీ చేయడం జరుగుతుందన్నారు . అలాగే కేంద్ర ప్రభుత్వం నుండి పోలవరం నిర్మాణం కొరకు 15 వేల కోట్లు, అమరావతి నిర్మాణం కొరకు 15 వేల కోట్లు వందరోజుల పూర్తి చేసుకున్న పాలనలో కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు సంపాదించుకోగలమని వాటితో రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని, అలాగే గిరిజనుల విద్య కొరకు మెంటాడ మండలంలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు కొరకు స్థల సమీకరణ జరిగిందని త్వరలో నిర్మాణాలు పూర్తి చేసుకోవడం జరుగుతుందని ఆమె అన్నారు. అనంతరం లోతుగెడ్డ పంచాయతీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్ సారా భీమారావుమరియు ముగ్గురు పంచాయతీ నెంబర్లు తో సహా 115 కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి టిడిపిలో మంత్రి సమక్షంలో కృష్ణమూర్తి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కండువా వేసి మంత్రి పార్టీలో చేర్చుకోవడం జరిగింది. లోతుగెడ్డ పంచాయతీ చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ సారా భీమారావు గత ఐదు సంవత్సరాలు పార్టీలో గ్రామస్థాయి నుంచి మండల స్థాయి నుంచి జిల్లా నాయకులు వరకు అటు పార్టీలో గాని ఇటు అధికారులు కానీ సర్పంచ్ గా గౌరవించడంలో విఫలమైందని బాధాకరంతో ఈరోజు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి టిడిపిలో చేరడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వంలో సర్పంచుకు తగిన గౌరవం లభించ లేదని అంతేకాకుండా ఎస్.టి కులానికి చెందిన సర్పంచ్ అని ఏ ఒక్కరు కూడా గౌరవించలేదని పేరుకే సర్పంచిని మిగతాదంతా ఇక్కడ ఉన్న చోట మోట నాయకులు నడిపించే వారిని ఆ బాధతో నన్ను నమ్ముకున్న ప్రజలకు ఏ విధమైన సహాయ సహకారాలు అందించడంలో విఫలమయ్యానని బాధతో మంత్రి సమక్షంలో టిడిపిలో చేరడం జరిగిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లో ఉమ్మడి ఎన్డీఏ కూటమి ఏర్పడడం ఎంతో సంతోష దాయికమని ఉమ్మడి ఎన్డీఏ కూటమిలో మిగిలిన సర్పంచ్ సమయాన్ని నన్ను నమ్ముకున్న గిరిజన నాయకులకు ప్రజలకుఅన్ని సహాయ సహకారాలు అందించాలంటే అది ఎన్డీఏకూటమి ప్రభుత్వంతో సాధ్యమవుతుంది ఉద్దేశ పూర్వంగా తెలియజేయడమైన. ఇకనైనా బడుగు బలహీన వర్గాల నాయకులను గాని సర్పంచ్ ను గాని గౌరవించాలని మంత్రిగా దృష్టికి తీసుకొని వెళ్లడమైనది.. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి త్రివిక్రమరావు, యం.పి.టి.సి అప్పల నరసమ్మ మండల పార్టీ అధ్యక్షులు చలుమూరి వెంకటరావు గెద్ద అన్నవరం గొర్లె ముసలి నాయుడు కృష్ణ మూర్తి పడాల గంగులుపలు అధికారులు,పలు గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జనసేన నాయకులు పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హమ్మయ్య.. కుమరాంలో తాగునీటి సమస్య పరిష్కారం

విశాలాంధ్ర - జామి : దాదాపు నెలరోజులుగా తాగునీటికి అల్లాడి పోయిన కుమరాం ప్రజలకు ఎట్టకేలకు తాగునీటి సమస్య పరిష్కార మయింది. గత కొద్ది రోజుల క్రితం కురిసిన వర్షాల కారణంగా గోస్తనీనది పొంగి ప్రవహించింది. దీంతో నదిలో ఉన్న పైపులు మరమ్మత్తులకు గురయ్యాయి. ఈకారణంగా కుమరాం గ్రామానికి తాగునీటి ఇబ్బందులు తలెత్తాయి. గ్రామంలోని బోర్లలో ఉప్పునీరు రావడంతో తాగునీటి కోసం కేన్‌లు పట్టుకుని మినరల్ వాటర్ కోసం పరుగులు తీసారు. కాంట్రాక్టర్ కూడా ట్యాంకర్లు ద్వారా సక్రమంగా నీటిని అందించలేక పోయారు. చివరకు సోమవారం పైపుల మరమ్మత్తులు పూర్తిఅయ్యాయి. అయితే మంగళవారం వచ్చే వాటర్‌ను తాగునీటికి వినియోగించవద్దని, బుధవారం నుంచి వినియోగించాలని కాంట్రాక్టర్ తెలిపారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు గురుకుల విద్యార్థిని ఎంపిక

విశాలాంధ్ర - నెల్లిమర్ల : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు నెల్లిమర్ల ఎంజెపిఏపి బీసీ బాలికల గురుకుల కళాశాల విద్యార్థిని పి.సౌజన్య మణి ఎంపికైంది. ఇటీవల నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సౌజన్య మణిని రాష్ట్రస్థాయి పోటీలకు నిర్వాహకులు ఎంపిక చేశారు. జిల్లా జట్టు తరపున పోటీల్లో పాల్గొంటుంది. విద్యార్థినిని కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ రమామోహిని, పీడీ సీహెచ్ కామేశ్వరి, అధ్యాపకులు అభినందించారు.

చింతాడలో జగన్ బొమ్మలతో ఆరోగ్య కార్డులు పంపిణీ

విశాలాంధ్ర - జామి : రాష్ట్రంలో ఏప్రభుత్వం అధికారంలో ఉంటే ఆయా ముఖ్యమంత్రుల ఫొటోలు సంక్షేమ పథకాల కరపత్రాలపై ముద్రించడం జరుగుతుంది. కానీ అందుకు విరుద్ధంగా మండలం లోని చింతాడ గ్రామంలో వైద్య, ఆరోగ్యశాఖ నిర్వహించిన 104 ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంలో గత సిఎం వైఎస్.జగన్ మోహనరెడ్డి ఫొటోతో ముద్రించిన ఆరోగ్య కార్డులను పంపిణీ చేసారు. ఈకార్డులను చూసిన ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక గ్రామ తెలుగుదేశం నేత బాలాజీ, తదితరులు వైద్యులను ప్రశ్నించారు. జగన్ బొమ్మతో ఉన్న కార్డులను పంపిణీ చేయడమేంటని ప్రశ్నించారు. అయితే తమకు ఈకార్డులే ఉన్నాయని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే పంపిణీ చేస్తున్నామని వైద్యులు చెప్పడం విశేషం..

పట్టణంలో వివిధ అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ పి.నల్లనయ్య

విశాలాంధ్ర - విజయనగరం అర్బన్ : విజయనగరంలో వివిధ ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పి.నల్లనయ్య ఈరోజు పరిశీలించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత, ప్రజా అవసరాలను తీర్చే క్రమాన్ని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. సాకేటి వీధిలో కమ్యూనిటీ హాల్ ను, అలాగే వివిధ ప్రాంతాలలో సిసి రోడ్లు, డ్రైన్లు వంటి నిర్మాణ పనులను గమనించారు.

విధి నిర్వహణలో చేసిన సేవలే ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలుస్తాయి

జడ్పీ చైర్ పర్సన్ మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్

విశాలాంధ్ర - చీపురుపల్లి : ప్రతి ఉద్యోగి తన పదవీకాలంలో నిబంధనకు అనుకూలంగా నిష్పక్షపాతంగా సేవలు అందించిన వారు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మద్య శ్రీనివాసరావు విజయనగరం మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్లు అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాలలో పనిచేసే పదవీ విరమణ పొందిన గదుల సత్యనారాయణ పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు పదవీ విరమణ పొందిన గదుల సత్యనారాయణ దంపతులను వారు శాలువతో సన్మానించి ఒకే జ్ఞాపికను అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని పదవీకాలంలో వారు ఆ ప్రాంత ప్రజలకు అందించిన సేవలు ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు.. ఉద్యోగులు తమ పదవీకాలంలో చేసిన సేవలు తమ శేష జీవితాన్ని సుఖాంతం ప్రశాంతం చేస్తాయన్నారు.. ఉద్యోగులకు ప్రభుత్వ నిర్దేశించిన నిబంధనలకు లోబడి సేవలు అందించిన నాడే ఉద్యోగుల జీవితం సార్థకం అవుతుందన్నారు. అలాగే ఒరే రెడ్డి శిరీష గరివిడి ఎంపీపీ విజయలక్ష్మి మాజీ జెడ్పిటిసి మీసాల వరహాలు నాయుడు వైఎస్ఆర్సిపి నాయకులు వల్లి రెడ్డి శ్రీనివాస్ నాయుడు ఇప్పిలి అనంతం పలువురు అధికారులు ఉపాధ్యాయులు లిసత్యనారాయణ మాస్టర్ సేవలు కొనియాడుతూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి మండల విద్యాశాఖ అధికారి బూసి నాయుడు గరివిడి మండల ఎంపీపీ మీసాల విజయలక్ష్మి జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వలిరెడ్డి శ్రీనువాస నాయుడుగరివిడి మండల పార్టీ నాయకులు మీసాల విశ్వేశ్వరరావు లిశ్రీ,శ్రీ,శ్రీ,కనకమహా లక్ష్మి ఆలయ కమిటీ చైర్మన్ ఇప్పిలి గోవిందరావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

ప్రతి ఒకరు రక్తదాతలగా తయారు కావాలి : ఆశయ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు రెడ్డి రమణ

విశాలాంధ్ర - చీపురుపల్లి : ప్రతి ఒక్కరూ తమ రక్తాన్ని దానం చేసి వేరొకరికి ప్రాణ దాత కావాలని ఆసియా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ పిలుపునిచ్చారు జాతీయ స్వచ్ఛంద రక్తదాన మాసోత్సవాలో భాగంగా చీపురుపల్లి జీవిఆర్ క్రీడా మైదానంలో ఆవరణలో ఆశయ యూత్ అసోసియేషన్ యువతకు రక్తదానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.. ఈ అవగాహన కార్యక్రమంలో రక్తదానంపై రక్తదానం ద్వారా వేరొక ప్రాణదాత కావాలని యువత కు అవగాహన కల్పించారు.లిఈ కార్యక్రమంలో ఆశయ సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ మాట్లాడుతూ. 1975 జాతీయ రక్తదాన దినంగా ఏర్పాటు చేయడం మైనదని అప్పటి నుండి అక్టోబర్ 1 నుండి. 31 వరకు జాతీయ రక్తదాన మాసోత్సవాలను జరుపుకోవడం. రక్తదానంపై అవగాహన కల్పించడం,కొత్త రక్తదాతలను తయారు చేయడం వంటి కార్యక్రమాలను చేయడానికి వీలు అవుతుందని అన్నారు. అలాగే 18 సంవత్సరాల నుండి 55 సంవత్సరాల వరకు ఆరోగ్యం వంతులు రక్తదానం చేయవచ్చు నని తెలిపారు. యువత రక్తదానం చేయడానికి ముందుకు రావలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో యువత ఆశయ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

ఏపీఎస్ఎస్‌డిసి శిక్షణ తరగతులను యువత సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - శృంగవరపుకోట : శృంగవరపుకోట స్థానిక ప్రభుత్వ డిగ్రీ కలశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ స్కిల్ హబ్ లో శిక్షణ పొందిన అభ్యర్థలకు శిక్షణా ముగింపు కార్యక్రమం ఏర్పటు చేసినట్లు కలశాల సమన్వయకర్త జి ఈరన్న తెలిపారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్. కేశవ రావు అధ్యక్షత వహించారు. ఇ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతు నిరుద్యోగ యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఉధేశంతో ఉచిత శిక్షణా కల్పించింది అని దినిని యువతీ యువకులు సాధ్విని యోగించుకోవాలని తేలిపారు. కళాశాల సమన్వయకర్త డాక్టర్ జి.ఈరన్న మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగ ప్రతి నియోజకవర్గం లో స్కిల్‌హబ్ లూ ఏర్పటు చేసి వారికి 3 నెలలు శిక్షణా ఇచ్చి ఉద్యోగావకాశాలు కల్పించమని తేలిపారు. స్కిల్‌హబ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ అధ్వర్యం లో ఇంతమందికి ఉపాధి కల్పించడం చాలా సంతోషం ఉంది అని ఇలాంటి కార్యక్రమలూ చాలా జరిగి మరింతమందికి ఉద్యోగ ఉపాధి పొందాలని తేలిపారు. శిక్షణా పొందిన అభ్యర్తులకు ధ్రువీకరణ పత్రాలను కళాశాల ప్రిన్సిపాల్ డా. సిహెచ్ కేశవరావు చేతిలమీదుగా అందించారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు కే.వాసుదేవరావు, డాక్టర్ వి.సుధీర్, సిహెచ్ శ్రీనివాసరావు, ఏపీ ఎస్ఎస్‌డిసి కోఆర్డినేటర్ భాస్కర్ రావు, ట్రైనర్స్ సన్యాసరావు మరియు మోహన్ రావు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం : ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు

విశాలాంధ్ర - చీపురుపల్లి : కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, అవ్వతాతలకు ఒకటో తేదీకి నాలుగు వేలు పింఛన్ అందజేసి వారిలో ఆనందం నింపుతోందని ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు మాజీ మంత్రి కిమిడి కళా వెంకటరావు అన్నారు మంగళవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా చీపురుపల్లి పట్టణం జి.అగ్రహారంలో జరిగిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఒకటో తేదీనే పేదలకు పింఛన్లు అందజేస్తున్నట్లు వివరించారు. వృద్ధులకు, నిరాశ్రయులకు పింఛన్‌అందజేసి వారిని ఆదుకుంటుందని చెప్పారు. వైసిపి హయాంలో పింఛన్ ఎప్పుడు అందుతుందో తెలియక దిక్కులు చూసిన పేదలకు కూటమి ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తుందని అన్నారు. ఒకటో తేదీ వచ్చిందంటే పేదల లో పండగ వాతావరణం నెలకొంటుందని వివరించారు. చీపురుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో పింఛన్ల పంపిణీ జోరుగా సాగుతోంది అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ చీపురుపల్లి నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ పిక్చర్లపాటి త్రిమూర్తులు రాజు. చీపురుపల్లి మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ మాజీ విప్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ గద్దె బాబురావు చీపురుపల్లి మండల పార్టీల అధ్యక్షుడు రౌతు కామ నాయుడు ఆర్ఇసిఎస్ మాజీ చైర్మన్ దన్నాన రామచంద్రుడు జనసేన చీపురుపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ మిషన్ గిరి శ్రీనివాసరావు. పట్టణ పార్టీ అధ్యక్షుడు గవిడి నాగరాజు సబి సోనియా ఆర్తి సాహూ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జామికి తాకిన గంజాయి వాసన

అలమండ రైల్వే స్టేషన్ వద్ద ముగ్గురు అరెస్టు



విశాలాంధ్ర - జామి : పక్కనే ఉన్న ఎస్‌కోట మండలంలో నిత్యం గంజాయి రవాణాదారులు ఎప్పటికప్పుడు దొరికి పోతున్నా, జామి మండలంలో మాత్రం ఎటు వంటి గంజాయి అలికిడి లేకుండా ఇంతకాలం ప్రశాంతంగా ఉంది. కానీ అటు ఎస్‌కోట, ఇటు విజయనగరంలో గంజాయి రవాణాదారులు పేట్రేగిపోవడంతోపాటు పోలీసుల నిఘా కూడా ఎక్కువయింది. జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ గంజాయి రవాణాదారులపై ఉక్కుపాదం మోపారు. దీంతో అక్రమ రవాణాదారుల దృష్టి ప్రశాంతంగా ఉన్న జామి మండలంపై పడింది. తాజాగా పక్కాగా అందిన సమాచారం మేరకు మండలంలోని అలమండ రైల్వే స్టేషన్ వద్ద పోలీసులు పక్కా సమాచారంతో మాటువేయగా ముగ్గురు వ్యక్తులు గంజాయితో పట్టుబడ్డారు. పట్టుబడిన వారు విజయనగరంకు చెందిన వారుగా గుర్తించారు. వీరినుంచి రెండుకిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈవిషయం తెలుసుకున్న మండల వాసులు గంజాయి వాసన మండలానికి తాకిందని అనుకుంటున్నారు.

పలు గ్రామాలలో గంజాయి బ్యాచ్‌లపై ఆరోపణలు..

ఇదిలా వుండగా మండలంలోని కొన్ని గ్రామాలలో గంజాయి సరఫరా బ్యాచ్‌లు ఉన్నాయంటూ ఆరోపణలు వస్తున్నాయి. కొందరు యువకులు బ్యాచ్‌లుగా కారులలోనూ, మోటార్ బైక్‌లపైనా గంజాయి రవాణా చేస్తున్నారని ప్రజలు చెప్పుకోవడం విశేషం. అయితే ఇప్పటివరకు ఎలా కొనసాగినా ఇకపై ప్రస్తుత ఎస్పీ చర్యల కారణంగా ఇటువంటి అక్రమ రవాణాదారుల ఆటలు సాగవని, పట్టుబడితే కఠిన శిక్షలు పడతాయని అంటున్నారు.

కొట్టం గ్రామంలో 'పొలం పిలుస్తుంది'

విశాలాంధ్ర - శృంగవరపుకోట : శృంగవరపుకోట మండలం కొట్టం మరియు కొత్తకోట గ్రామాలలో ఏడిఏఎల్ విజయ మరియు అగ్రికల్చర్ అధికారి రవీంద్ర నేతృత్వంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది దీనిలో భాగంగా క్షేత్ర సందర్శన చేసి పొలంలో కాండం తలచు పురుగు మరియు వడ తెగులు లో గుర్తించి వాటి నివారణ మార్గాల గురించి రైతులకు అవగాహనను తెలియపరచడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఎల్ రవి, టి చంద్రశేఖర్, జి శ్రీకాంత్, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఏపీ వైద్య ఆరోగ్యశాఖ, విద్యుత్ శాఖ మంత్రులను కలిసిన ఎమ్మెల్యే బేబీ నాయన

విశాలాంధ్ర - బొబ్బిలి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వై.సత్య కుమార్ యాదవ్‌ని మర్యాద పూర్వకంగా కలిసి తిరుమల స్వామివారి ప్రసాదాన్ని ఎమ్మెల్యే బేబీనాయన అందించారు. ఈ సందర్భంగా బొబ్బిలి పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల వైద్యశాలగా మార్చాలని, బాడంగిలో అసంపూర్తిగా ఉన్న ఆసుపత్రిని పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా చూడాలని కోరారు.అందుకు సానుకూలంగా స్పందించిన గౌరవ మంత్రిఈ రెండు ఆసుపత్రులను అభివృద్ధి చేసేందుకు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఏపీ విద్యుత్ శాఖ మంత్రి ని కలిసిన ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే. రంగారావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ని మర్యాద పూర్వకంగా కలిసి తిరుమల స్వామివారి ప్రసాదాన్ని ఎమ్మెల్యే బేబీనాయన అందించారు. అందుకు మంత్రికి కృతజ్ఞతలు ను ఎమ్మెల్యే బేబీ నాయన తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ఉన్న పట్టణం మరియు గ్రామాలకు నాణ్యమైన విద్యుత్ అందించే విధంగా కొత్త సబ్-స్టేషన్లను ఏర్పాటు చేయాలని మంత్రి ని ఎమ్మెల్యే బేబీ నాయన కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి బొబ్బిలి నియోజకవర్గ అభివృద్ధి తమ పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

ప్రతి ఒక్కరు పరిశుభ్రతకు పెద్దపీట వేయాలి

విశాలాంధ్ర - విజయనగరం అర్బన్ : స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు పరిశుభ్రతకు పెద్దపీట వేయాలని స్థానిక శాసన సభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు అన్నారు. ఈరోజు విజ్జీ స్టేడియంలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా క్రీడా ప్రాంగణాన్ని విజయ నగరం నగరపాలక సంస్థ కమిషనర్ పి నల్లనయ్య, ప్రజారోగ్య సిబ్బంది, క్రీడా కారులతో కలిపి శుభ్రపరిచారు. ముందుగా హాకి క్రీడాకారులకు హాకీ స్టిక్కులను అందజేశారు. ఆ తర్వాత క్రీడా మైదానం చుట్టుపక్కల ఉన్న చెట్ల పొదలు, మొక్కలను తొలగించి వేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ ప్రధాన మంత్రి మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుతో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలు నగరంలో గత 15 రోజులుగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా క్రీడాకారులతో కలిపి విజ్జి స్టేడియంలో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. ఇదే స్ఫూర్తి కొనసాగిస్తూ ప్రతి ఒక్కరూ పరిస రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. ఈ కార్య క్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండ పల్లి సాంబమూర్తి, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి వెంకటేశ్వర్రావు, టిడిపి నాయకులు ఐవిపి రాజు, విల్లా విజయ్ కుమార్, స్థానిక కార్పొరేటర్ గాదం మురళి, ప్రసాదుల లక్ష్మీప్రసాద్, కర్రోతు నర్సింగ రావు, ఆల్తి బంగారు బాబు పాల్గొన్నారు.

సంక్షేమ పాలన తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

ఎమ్మెల్యే పూసపాటి ఆదితి విజయలక్ష్మి గజపతిరాజు

విశాలాంధ్ర - విజయనగరం అర్బన్ : సంక్షేమ పాలన తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని స్థానిక శాసనసభ్యులు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు అన్నారు. మంగళవారం ఎన్టీఆర్ భరోసా ద్వారా అందిస్తున్న పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. విజయనగరంలోని 5 వ డివిజన్ దాసన్నపేట లోని నవాబుపేట లోనూ, 45 వ డివిజన్ కేఎల్ పురం మొండవీధిలోను నిర్వహిస్తున్న పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొని పింఛన్దారులకు పింఛన్లు అందజేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల హామీలో చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు ఒకటో తేదీ నాటికి పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. అలాగే గతంలో ఉండే 3 వేల పింఛన్ ను 4 వేలకు పెంచి అందజేస్తున్నారన్నారు. అంబేద్కర్ ఆశయమైన సంక్షేమం, సమసమాజ స్థాపనను ఆనాడు దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు అమలు చేశారని గుర్తు చేశారు. దేశంలోని సంక్షేమ పాలనను ఆదర్శంగా నిలిపారని అన్నారు. అదే స్ఫూర్తితో ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఇంకా అర్హులైన వారికి కూడా త్వరలో పింఛన్లు అందించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పి. నల్లనయ్య, సహాయ కమిషనర్ సిహెచ్ తిరుమలరావు, టీడిపి నాయకులు ఐవీపీ రాజు, స్థానిక కార్పొరేటర్ గాదం మురళి తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పి.నల్లనయ్య తెల్లవారుజాము నుండే వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ పింఛన్ పంపిణీ విధానాన్ని పరిశీలించారు. పింఛన్ దారులు ఇంటికి వెళ్లి మరి పింఛన్ అందిస్తున్న ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. అందరూ సంతోషాన్ని వ్యక్తం చేయడంతో సంతృప్తి వ్యక్తం చేశారు.

అదనపు ఎస్పీ (అడ్మిన్) గా బాధ్యతలు చేపట్టిన సౌమ్యలత

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) గా సౌమ్యలత మంగళవారం పోలీసు కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఎసిబిలో పని చేస్తున్న సౌమ్యలతను విజయనగరం జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన)గా నియమించింది. అదనపు ఎస్పీగా సౌమ్యలత బాధ్యతలు చేపట్టిన తరువాత జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ను జిల్లా పోలీసు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి, పూల మొక్కను అందజేశారు.జిల్లా ఎస్పీ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయ పని తీరును పర్యవేక్షించాలని, రాష్ట్ర డిజిపి కార్యాలయం, రేంజ్ పోలీసు కార్యాలయాలతో జరపాల్సిన ఉత్తర ప్రత్యుత్తరాలు ఎటువంటి కాలయాపన లేకుండా జరిగే విధంగా చూడాలని అదనపు ఎస్పీ సౌమ్యలతను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.డైరెక్ట్ డిఎస్పీగా పోలీసుశాఖకు ఎంపికైన పి.సౌమ్యలత, గతంలో బొబ్బిలి, ఇంటిలిజెన్సు, ఎసిబిలో సమర్థవంతంగా పని చేసారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన అదనపు ఎస్పీ పి.సౌమ్యలత ను డిఎస్పీలు ఎం.శ్రీనివాసరావు, ఎం.వీరకుమార్, సిఐలు ఎవి లీలారావు, ఆర్‌వి ఆర్కే చౌదరి, ఎస్.శ్రీనివాస్, టి.శ్రీనివాసరావు, జి.రామకృష్ణ, ఎన్.వి.ప్రభాకరరావు, బి.లక్ష్మణరావు, షణ్ముఖరావు, బి.వెంకటరావు, ఆర్ఎస్ఐలు ఎన్.గోపాల నాయుడు, ఆర్.రమేష్ కుమార్, టి.భగవాన్ మరియు పలువురు పోలీసు అధికారులు, జిల్లా పోలీసు కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి, పుష్ప గుచ్ఛాలను, పూల మొక్కలను అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర - శృంగవరపుకోట : శృంగవరపుకోట మండలం కేంద్రంలో సుబ్బిరామిరెడ్డి కళ్యాణ మండపంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో సీఐ వివిఎన్ మూర్తి మరియు ఎస్ఐ గంగరాజు ఆధ్వర్యంలో సంకల్పం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు నిర్వహించినట్లు సీఐ తెలియజేశారు. ఇందులో భాగంగా డ్రగ్స్ వాడటం వలన జరిగే దుష్పరిణామాలు, వాడేటు వంటి పరిస్థితులు కారణంతో శరీరం మరియు మనసు మీద చూపే తీవ్ర ప్రభావాల గురించి కుటుంబ మరియు ఆర్థిక సమస్యలు అనారోగ్య సమస్యలు గురించి క్లుప్తంగా విద్యార్థులకు తెలియజేశారు అదే విధంగా చట్టాల గురించి వీడియోలు మరియు కరపత్రాలు ఫ్లెక్సీల రూపంలో క్విజ్ రూపంలో పిల్లలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా యాంటీ డ్రగ్స్ కమిటీ, డ్రగ్ కంప్లైంట్ బాక్స్ కళాశాలలో ఏర్పాటు చేశామని సీఐ వివిఎన్ మూర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గంగరాజు మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు మరియు కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

శ్రీవారి లడ్డు నెయ్యిలో జంతు అవశేషాలు కలవడం భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయి

విశాలాంధ్ర - చీపురుపల్లి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తిరుమల తిరుపతి దేవస్థానం లో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో హిందువులంతా ఎంతో పవిత్రంగా స్వీకరించే శ్రీవారి లడ్డు ప్రసాదములో జంతు అవశేషాలు ఉపయోగించడం భక్తుల మరో భావాలను దెబ్బతీశాయని జనసేన పార్టీ చీపురుపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ విసినిగిరి శ్రీనివాసరావు అన్నారు. జంతు అవశేషాలు వినియోగానికి నిరసనగా మంగళవారం స్థానిక ఆంజనేయ పురంలో కల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అలాగే ఆలయం ప్రాంగణం చుట్టూ ఆలయం లోపల వెలుపల దీపారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు... శ్రీవారి లడ్డు తయారీలో ఉపయోగించే నెయ్యిలో జంతు అవశేషాలు కలిసి అపవిత్రం జరిగిందనే వార్త తెలిసిన క్షణం భారతదేశంలో ఉన్నటువంటిహిందువులందరి మనోభావాలు ఎంతగానో గాయపడ్డాయి అని అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న హిందువుల , శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలను గౌరవించి ఎంతో ఆవేదనకు గురైన క్షణంలో ప్రజలందరి తరపున ఆ భగవంతుని కి క్షమాపణ కోరుతున్నామన్నారు. ప్రసాదంలో జంతు అవశేషాలు కలయికకు నిరసనగా రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి లికొణిదెల పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష లి చేపట్టడం జరిగింది అన్నారు. పవన్ కళ్యాణ్ చేపట్టిన ఈ బృహత్తరమైన కార్యక్రమానికి సంఘీభావంగా చీపురుపల్లిలో శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ??లిదీపారాధనలి?? కార్యక్రమాన్ని నిర్వహించినట్లు విషయగిరి తెలిపారు. సనాతన ధర్మ పరిరక్షణ, ధర్మో రక్షితి రక్షితః స్థాపనే ధ్యేయంగా ఈ రోజున దీపారాధన కార్యక్రమం ప్రతి నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోఉన్న హిందూ దేవాలయాల్లో జనసైనికులు వీర మహిళలు ప్రతి ఒక్కరు కూడా నిర్వహించడం చాలా ఆనందదాయకం అన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలు పట్ల మన సనాతన ధర్మం పట్ల ప్రతి ఒక్కరిలో భక్తి భావాన్ని పెంపొందించి సమాజ శ్రేయస్సు కోసం ఎవరి ధర్మాన్ని, ఎవరి మతాన్ని, వారు ఆచరిస్తూ పరమతాన్ని గౌరవించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ విసినిగిరి శ్రీనివాసరావు చీపురుపల్లి టిడిపి టౌన్ ప్రెసిడెంట్ గవిడి నాగరాజు మెరకముడిదాం జనసేన పార్టీ మండల అధ్యక్షులు రౌతు కృష్ణవేణి నాయుడు కళింగ వాణిజ్య విభాగం అధ్యక్షులు పొట్నూరు త్రినాధరావు కింతలి వాసు ఎచ్చెర్ల లక్ష్మనాయుడు కనికంనాయుడు సిడగం రామచంద్రరావు సూరి నాయుడు రేగాన అప్పలనాయుడు రేగాన రామారావు దిండి వెంకట్రావు జనసేన శంకర్ సత్య కనకరాజు మరియు వీర మహిళలు జనసైనికులు పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి గోవింద నామాలతో సంకల్పం చేస్తూ దీపారాధన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.

విశాలాంధ్ర ➤ విజయనగరం

పేజి : 3

బుధవారం 2, అక్టోబరు 2024

విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంతో గీత కార్మికుడు విద్యుత్ షాక్‌తో మృతి

విశాలాంధ్ర - బొబ్బిలి : మండలం కొండదేవపల్లి గ్రామపంచాయతీ కి చెందిన రాగోలు కృష్ణ (50) పామాయిల్ తోటలో గెలలు కోస్తుండగా విద్యుత్ వైర్లు క్రిందకి వేలాడి ఉండడంతో విద్యుత్ వైర్లకు తగిలి విద్యుత్ షాక్ తో అక్కడికక్కడే మృతి చెందినట్లు మృతుడు భార్య లక్ష్మి బొబ్బిలి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు బొబ్బిలి పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం బొబ్బిలి ప్రభుత్వాసుపత్రికి తరలించారు మృతుడికి ఇరువురు కుమార్తెల కలరు. ఇంటి పెద్ద మృతి చెందడంతో భార్య లక్ష్మి తీవ్రంగా రోదించింది. మృతుడు నిరుపేద గీత కార్మికుడు కావడంతో ప్రభుత్వం కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వృద్ధులకు ప్రభుత్వం రాయితీలను పెంచాలి

విశాలాంధ్ర - విజయనగరం ఫోర్ట్ : ప్రపంచ వయోవృద్ధులు దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం సాయంత్రం పట్టణం లోని జిల్లా వయోవృద్ధులు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కుప్పూరావు మాట్లాడుతూ వయోవృద్ధులు ఇళ్లలో జరుగుతున్న వేధింపులను అరికట్టాలని, వేధింపులకు గురి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని, వయోవృద్ధులు సంక్షేమానికి ప్రభుత్వాలు కృషి చేయాలని, వయోవృద్ధులు సంఘం ప్రభుత్వాలు ప్రకటించిన రాయితీలను శత శాతం అమలు చేయాలని డిమాండ్ చేశారు. పట్టణంలోని ఎన్సిఎస్ పంచముఖ హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో ఉన్న జిల్లా వయోవృద్ధులు సంక్షేమ సంఘం కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ ఎన్సీఎస్ థియేటర్ కూడలి, స్టేట్ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ కూడలి, మీదుగా కన్యకా పరమేశ్వరి దేవాలయం కూడలికి చేరుకుంది. ఈ కూడలిలో మానవ హారాన్ని చేపట్టారు. తమ డిమాండ్ల పై నినాదాలు చేశారు. అనంతరం ర్యాలీ చిన్న వీధి మీదుగా తిరిగి వయోవృద్ధులు సంక్షేమ సంఘం కార్యాలయానికి చేరుకుంది. ఈ ర్యాలీలో సంఘం కార్యదర్శి కట్టమూరు చంద్రశేఖర్, జగన్నాథ రావు, గిడుతూరు పైడితల్లి, అల్లంకి బసవ మూర్తి, త్రినాథ్ ప్రసాద్, మండ విల్లి వెంకటరాజు లతో పాటు వయో శ్రేయోభిలాషుల సంక్షేమ సంఘం ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీ కామాక్షి నవరాత్రి మహోత్సవాలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : బొండాడవీధిలో 131 సంవత్సరంలుగా వేంచేసియున్న శ్రీ మహాగణపతి కామాక్షి సమేత ఏకాంబరేశ్వర స్వామి వారి దేవాలయంలో దసరా నవరాత్రుల మహోత్సవాలు సందర్భంగా మంగళవారం పాలక మండలి సభ్యులు కరపత్రాలు విడుదల చేశారు. పాలకమండలి అధ్యక్షుడు అప్పలబత్తుల సోమరాజు మాట్లాడుతూ అక్టోబర్ 03 వ తేదీ గురువారం నుండి 12 వ తేదీ శనివారం వరకు దసరా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడునని తెలియజేసారు. నవరాత్రి ఉత్సవాలులలో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు లక్కోజు ఓంకార ఆచార్య సిద్ధాంతిచే మొదటిరోజు దేవిభాగవతం ప్రవచనం చెప్పబడునని, ప్రతిరోజు అమ్మవారికి కుంకుమార్చనలు,విశిష్ట పూజలు, 108 మంది సువాసినిలచే శ్రీ చక్ర సహస్ర కుంకుమార్చన జరుగుతుందన్నారు. అక్టోబర్ 10 వతేదీన మహిళ మండలి సభ్యులచే అమ్మవారికి ఊరేగింపుగా 'సారె' సమర్పించడం జరుగుతుందన్నారు. నవరాత్రులలో వివిధ సాంస్కృతిక కార్యక్రమంలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు నాగమల్లి లోకనాథ గణపతిరావు,కాకినాడ శశిభూషణరావు, మందరపు వరహాచారి,నాగమల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళ పైన లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తికి 22 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష

విశాలాంధ్ర - బొబ్బిలి : పట్టణం మార్చి ఒకటి 2020వ సంవత్సరంలో మున్సిపాలిటీలో గల పాత బొబ్బిలి ప్రసాద్ నగర్ కి చెందిన డొంకా రమేష్ (45) సంవత్సరాలు అనే వ్యక్తి, ఇంట్లో బాధితురాలి భర్త లేని సమయంలో మద్యం మత్తులో లైంగిక దాడి పాల్పడినట్లు బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి పట్టణ సీఐ ఈ. కేశవరావు ఐపిసి సెక్షన్ 376 క్లాజ్ 2 ఎఫ్ , నాలుగు యాబై, సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు పూర్తి చేసి, కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు సాక్షులను విచారించి, ముద్దాయి నేరం చేశాడని అన్ని ఆధారాలతో నిరూపణ కావడంతో మంగళవారం విజయనగరం ఐదవ ఎడిజే కమ్ మహిళా కోర్టు న్యాయమూర్తి, ఎన్. పద్మావతి ముద్దాయికి 22 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రెండు వేల రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు పట్టణ సీఐ సతీష్ కుమార్ విలేకరులకు తెలిపారు. ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ .ఎం. రవీంద్రనాథ్ ఉన్నారు.. సకాలంలో సాక్షులను ప్రవేశపెట్టి కేసుకు సహకరించిన హెడ్ కానిస్టేబుల్, సి. హెచ్. స్వామి నాయుడుని ఈ సందర్భంగా పట్టణ సీఐ సతీష్ కుమార్ అభినందించారు.

పుష్పాలంకరణలో పైడితల్లి అమ్మవారు



విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ఉత్తరాంధ్ర ఇలవేల్పుశ్రీ పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవాలు పట్టణంలో వైభవంగా జరుగుతున్న నేపథ్యంలో మంగళవారం చదురు గుడికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారినిదర్శించుకున్నారు. ఆలయంలో అమ్మవారికి పంచామృత అభిషేకం నిర్వహించి విశేష పుష్పా లంకరణ చేసి పూజలు నిర్వహించారు. భక్తులు కమలాపండ్లుసమర్పించారు. వనం గుడిలో కూడా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం వద్దకు చేసిన భక్తులకు ఆలయ అర్చకులు ఏడిద వెంకటరమణ పూజారి బంటుపల్లి వెంకట్రావు పూజలు చేశారు.

12 నుంచి కొత్త మద్యం పాలసీ.. 9వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలి

11 న డ్రా ద్వారా షాప్‌లు కేటాయింపు

డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ బాబ్జీ రావు

విశాలాంధ్ర - విజయనగరం రూరల్ : ప్రభుత్వ మద్యం షాపులను రద్దుచేసి, వాటి స్థానంలో ప్రైవేట్ షాపుల విధానాన్ని అమలులోకి తెచ్చేందుకు ప్రస్తుత ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో ఆసక్తిగల వారు ఈ నెల 9వ తేదీలోగా 2 లక్షల రూపాయలు ప్రభుత్వ రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ ఎస్వీవిఎస్ బాబ్జి రావు తెలిపారు. డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ నెల 12 నుంచి అమల్లోకి రానున్న కొత్త మద్యం పాలసీ విధానానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు.ఒక దరఖాస్తుకు 2 లక్షల రూపాయలు ప్రభుత్వ రుసుము చెల్లించి (నాన్ రిఫండబుల్) ఒక వ్యక్తి పేరు పై ఎన్ని దరఖాస్తులైనా చేసుకోవచ్చని పేర్కొన్నారు. 2 సంవత్సరముల కాలవ్యవధిగా, జనాభా ప్రాతిపదికన షాపు లైసెన్స్ ఫీజులు 50,55,65,85 లక్షలుగా విభజించినట్లు తెలిపారు. దరఖాస్తులను ఆన్లైన్ లేదా ఆఫ్లైన్లో చేసుకోవచ్చని, విజయనగరం జిల్లా పరిధిలో 10 ఎక్సైజ్ స్టేషన్లు, పార్వతీపురం మన్యం జిల్లాలో ఐదు ఎక్సైస్టేషన్ల పరిధిలో ఈ దరఖాస్తు స్వీకరించడం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం ప్రకారం ఈ నెల తొమ్మిదో తేదీ సాయంత్రం ఐదు గంటల్లోగా దరఖాలను స్వీకరించి 11వ తేదీన జిల్లా కలెక్టర్ సమక్షంలో లాటరీ పద్ధతిలో షాపులు కేటాయింపు చేయడం జరుగుతుందని తెలిపారు.షాప్ లైసెన్స్ ఫీజులను ప్రతి రెండు నెలల ఒకసారి విడతలవారీగా స్వీకరించడం జరుగుతుందని చెప్పారు. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు షాపులలో అమ్మకాలు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో విజనగరం-1 ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మన్మథరావు పాల్గొన్నారు.

శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం లో ఈనెల 3 నుండి 12వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : పట్టణంలోని రింగ్ రోడ్ టౌన్ సెంటర్ లే-అవుట్ శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం లో ఈనెల 3నుండి12వ తేదీ వరకు23వ బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు శ్రీ శ్రీ నివాస్ సేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పిల్లా విజయకుమార్, చెరుకూరి శ్రీధర్ లు కరపత్రాలు ద్వారా తెలిపారు. ఈనెల 3న సాయంత్రం విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, రుత్విక్వరుణం, అంకురార్పణ, 4న మండపారాధన, ధ్వజారోహణం, గజవాహనంపై శ్రీవారివారి తిరువీధి, ఊంజల్ సేవ, 5న శ్రీనివాస వైభవం వ్రతం, హనుమ ద్వాహనసేవ, ప్రత్యేక హెూమం,6న సుదర్శన హెూమం, శేషవాహనంపై శ్రీ స్వామి వారి తిరువీధోత్సవం, 7నవసంతోత్సవం, 8న తోమాలసేవశ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవ కళ్యాణం 9న అష్టదళపాద పద్మార్చన, రాత్రి తెప్పోత్సవం,10న పండిత సదస్యం11న సహస్ర నామహెూమం12న శ్రవణ నక్షత్రం సందర్భంగా కొట్టాలి ఉత్సవం,చక్రతీర్థోత్సవం, పూర్ణాహుతి, సాయంత్రం శ్రీ పుష్పయాగం కార్యక్రమం జరుగుతాయి. ఈ కార్యక్రమాలుశ్రీమాన్ పీసపాటి బదరీనారాయణాచార్యులు, శ్రీ పీసపాటి రామక్రుష్ణమాచార్యులుపర్యవేక్షణలో జరుపుతున్నట్లు కార్యదర్శి శ్రీధర్ తెలిపారు.

మహాత్మా గాంధీజీ లాల్ బహదూర్ శాస్త్రీజీల జీవితాలు మనకు ఆదర్శం : బూరాడ శివకృష్ణ

విశాలాంధ్ర - రాజాం : జ్ఞాన జ్యోతి విద్యా లయ కరస్పాండెంట్ నడికుప్పల తారకేశ్వర రావు ఆధ్వర్యంలో మంగళ వారం జ్ఞాన జ్యోతి విద్యాల యంలో మహాత్మా గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రీజి జయంతి సందర్భంగా, నేటి తరం కచ్చితంగా వారి జీవితాలను గురించి తెలుసుకుని ఆదర్శంగా తీసుకుని జీవించాలని, ప్రతీ క్షణం సత్యం, ధర్మం, అహింస అనే సిద్ధాంతాలకు కట్టుబడి, బాల్యం నుండే దారుణమైన కష్టాలను అనుభవించి వాటిని ధైర్యంగా ఎదుర్కొని అత్యుత్తమ కీర్తిని గడించి, దేశ ప్రజల హితం కోసం బ్రతికిన మహాపురుషులను, వారి త్యాగాలను ప్రతిక్షణం గుర్తుపెట్టుకుని కృతజ్ఞతతో జీవించాలని, ముఖ్యంగా బాల్యంనుండే మహాత్ముల జీవితాలను తెలుసుకుని సన్మార్గంలో నడుస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించి సమాజ హితం కోసం ప్రతీ ఒక్కరూ జీవించాలని మోటివేషనల్ స్పీకర్ బూరాడ శివకృష్ణ తెలియచేశారు.

పలు వార్డులలో పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర - రాజాం : స్థానిక మున్సిపాలిటీలో మంగళవారం పింఛన్ల పంపిణీ చురుకుగా జరిగింది. ఆదర్శనగర్ వార్డు సచివాలయ పరిధిలో టిడిపి నాయకులు మరిపి జగన్ మోహన్, గంది గోపి, మాధవి చేతుల మీదగా, తెలగా వీధి సత్యనారాయణ పురం లో టిడిపి నాయకులు జి.రమేష్ చేతులు మీదుగా లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ జరిగింది కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

గంట్యాడ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - గంట్యాడ : మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు తెలియజేసిన విషయాలను సంబంధిత అధికారులు సత్వరమే పరిష్కరించాలని ఎంపీపీ పీరు బండి హైమావతి ఆదేశించారు మంగళవారము మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ పీరు బండి హైమావతి అధ్యక్షతన జరిగింది. శాకలవారీగా సమీక్షపై ప్రగతి జరిగింది ఈ సందర్భంగా అధికారులు వారి వారి శాఖల ప్రగతిని చదివి వినిపించారు. ఈ సమావేశంలో ఎంపీపీ పీరు బండి హైమావతి జడ్పిటిసి వర్రీ నరసింహమూర్తి జిల్లా ఎస్సీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పీరు బండి జైహింద్ కుమార్ ఎంపీడీవో భవాని తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి చెకుముకి పోటీలు

విశాలాంధ్ర - బాడంగి : బాడంగి జడ్పీ పాఠశాలలో జానవిజ్ఞాన వేదిక,సమగ్రశిక్ష సౌజన్యంతో పాఠశాల సైన్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి పోటీలను.మంగళవారం నిర్వహించారు, మండలంలో గల అన్ని ఉన్నత పాఠశాలలనుండి విద్యార్థులు హాజరవ్వగా ఈ పోటీ పరీక్షలలో జడ్పీ పాఠశాల పాల్తేరు విద్యార్థులు ప్రథమ స్థానం సాధించగా వీరు జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనున్నారు.

సీజనల్ వ్యాధులు, రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర - విజయనగరం అర్బన్ : సీజనల్ వ్యాధులు మరియు రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం విజయనగరం మహేంద్ర హాస్పిటల్స్ డాక్టర్స్ మరియు ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీస్ అసోసియేషన్ అధ్యక్షులు పి.రామయ్య పంతులు ఆధ్వర్యంలో మంగళవారం విజయనగరం మహేంద్ర హాస్పిటల్ వద్ద గ్రామీణ వైద్యులకు సీజనల్ వ్యాధులపై మరియు రొమ్ము కాన్సర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మహేంద్రగిరి ఎమ్మెస్ జనరల్ సర్జన్ రొమ్ము క్యాన్సర్ పై, డాక్టర్ ప్రశాంతి గైనకాలజీ పై డాక్టర్ జయశంకర్ కృష్ణ సీజనల్ వ్యాధులపై అవగాహన నిర్వహించారు. గ్రామాల్లోని పట్టణాల్లోని మారుమూల ప్రాంతాల్లో సేవలు అందించే వైద్యులకు, గ్రామీణ ప్రాంతాల్లో సేవలందించే వారికి అవగాహన కల్పించడం ద్వారా సరైన సమయంలో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని నిపుణులైన వైద్యుల దగ్గరికి పంపించి సహాయం అందించగలరని తెలిపారు. చాలా సందర్భాల్లో ప్రాణాపాయ స్థితి నుంచి తప్పించగలిగించడానికి ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఉపయోగపడతాయని డాక్టర్ మహేంద్రగిరి తెలిపారు. అనంతరం పిఎంపి అసోసియేషన్ అధ్యక్షులు పి రామయ్య మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు ప్రాథమిక వైద్యం మాత్రమే చేయాలని చేసి నిపుణులైన వైద్యులకు పంపించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

తడి చెత్త పొడి చెత్త వేరుచేసి పారిశుధ్య వాహనాలకు అందించండి : మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి

విశాలాంధ్ర - బొబ్బిలి : పట్టణ ప్రజలు వ్యాపార వర్గాలు పట్టణ పారిశుధ్యం కోసం తడి చెత్త పొడి చెత్త వేరుచేసి మునిసిపల్ పారిశుధ్య వాహనాలు సిబ్బందికి అందించాలని విచ్చలవిడిగా రోడ్ల పైన కాలువల పైన చెత్తను వేస్తే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి హెచ్చరించారు. మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా శాలరీ ఇన్స్పెక్టర్ మరియు పబ్లిక్ హెల్త్ మేస్త్రీలతో శ్వేతా చలపతి స్కూల్ రోడ్డు, ఎన్టీఆర్ బొమ్మరోడ్డు మరియు తాండ్రపాపారాయ జంక్షన్ ఏరియాల్లో పర్యటించారు. శ్వేత చలపతి స్కూలు వద్ద ఉన్న ఎలక్ట్రికల్ బంకు చుట్టూ చెత్తలు వేస్తున్నట్టుగా గుర్తించి వారికి జరిమానా విధించాలని ఆదేశించారు. ఎన్టీఆర్ బొమ్మరోడ్డులో డ్రెయిన్ బ్లాక్ అయినట్టుగా గుర్తించి అక్కడ సిల్టును తొలగించి నీరు పారే విధంగా చేయాలని ఆదేశించారు. తాండ్ర పాపారాయ బొమ్మ జంక్షన్ వద్ద చెత్తలను తొలగించి, చుట్టుపక్కల షాపుల వారికి అక్కడ చెత్తలు వేయకుండా నైట్ శానిటేషన్ వెహికల్ వచ్చినప్పుడు నేరుగా ఆ వాహనానికి అందించేలా వారికి అవగాహన కల్పించాలని ఆదేశించారు. తదుపరి వంతరం రోడ్డు మరియు పూల్ బాగ్ సచివాలయాల పరిధిలో జరుగుతున్న సామాజిక పింఛనుల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు.

చీడపీడల యాజమాన్యం మీద అవగాహన

విశాలాంధ్ర - బాడంగి : పాల్తేరు మరియు బొత్సవాని వలస గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం వ్యవసాయ అధికారి కే.శిరీష నిర్వహించడం జరిగింది. క్షేత్ర పరిశీలనలో భాగంగా వరి పంట పరిశీలించి చీడపీడల యాజమాన్యం మీద అవగాహన కల్పించడం జరిగింది. ముఖ్యంగా ఆకు ముడత గమనించడం జరిగింది దానికి కార్ టాప్ హైడ్రోక్లోరైడ్ రెండు గ్రాములు లీటర్ నీటికి పిచికారి చేయవలసిందిగా సూచించారు. అలాగే సుడి దోమ పెరిగే అవకాశం ఉంది కాబట్టి ప్రకృతి వ్యవసాయంలో తూటి కాడ కషాయంతో నివారించవచ్చు అని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది జిల్లేడు ద్రావణం తయారీ పద్ధతిని చేసి చూపించడం జరిగింది, పొటాష్ ఎరువు ప్రత్యామ్నాయంగా జిల్లేడు ద్రావణం ఉపయోగించు కోవచ్చని తెలియజేయడం జరిగింది.ఎ.ఎం.సి.సెక్రెటరీ పత్తి కొనుగోలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బొత్సవాని వలస ఎంపీటీసీ సభ్యులు యజ్జల లక్ష్మి పాల్తేరు మరియు బొత్సవాని వలస గ్రామ పెద్దలు, ఏఎంసీ సెక్రెటరీ, వి.హెచ్.సి. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతి రాజును మర్యాద పూర్వకంగా కలసిన అవనాపు విక్రమ్, భావన దంపతులు

విశాలాంధ్ర - విజయనగరం : కేంద్ర మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు, విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు నుమంగళ వారం జనసేన నాయకులు అవనాపు విక్రమ్, భావన దంపతులు మర్యాదపూర్వకంగా కలిసారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ జాతీయ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ గారి సమక్షంలో జనసేన పార్టీలో చేరిన అవనాపు విక్రమ్, డాక్టర్ అవనాపు భావనలు కూటమిలో మిత్రపక్షం అయిన తెలుగుదేశం నేతలు అశోకగజపతిరాజు, అదితి గజపతిరాజులను మర్యాద పూర్వకంగా కలసి దుశ్శాలువా కప్పి, పూలమొక్కలను అందించారు. తాము జనసేన పార్టీలో చేరిన విషయాన్ని తెలిపారు.అవనాపు విక్రమ్ భావన దంపతులకు వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ మాజీ ఛైర్మన్ కాళ్ళ గౌరీశంకర్ గారు, సంపత్ ఈశ్వర్ రాజు, ఎన్నింటి నరసింగరావు, మద్దిల అప్పలనాయుడు, షేక్ మారేష్, సిరిసెట్టి పైడిరాజు, అప్పురబోతు రాంబాబు, వంకా నూకరాజు, ఖాదర్ పాల్గొన్నారు.